# ఉయ్యూరు నగర పంచాయతీ

## శానిటరీ మరియు నో అబ్జక్షన్ సర్టిఫికేట్

ఆర్.ఓ.సి.నెం 281/2025/F1. తేది 21.04.2025

**విషయం:** పారిశుధ్య విభాగం -ఉయ్యూరు నగర పంచాయతీ – శ్రీ శ్రీనివాస అక్షరాలయం ఇంగ్లీష్ మీడియం స్కూల్, ఉయ్యూరు వారికి – శానిటరీ సర్టిఫికేట్, నో అబ్జక్షన్ సర్టిఫికేట్ ను – జారీచేయుట గురించి.

**సూచిక:** 1) ది.09.04.2025 తేదిన గల ప్రధానోపాధ్యాయులు, శ్రీ శ్రీనివాస అక్షరాలయం ఇంగ్లీష్ మీడియం స్కూల్, ఉయ్యూరు, వారి అర్జీ.

******

పై సూచిక నందు గల ప్రధానోపాధ్యాయులు శ్రీ శ్రీనివాస అక్షరాలయం ఇంగ్లీష్ మీడియం స్కూల్, ఉయ్యూరు, వారుశానిటరీసర్టిఫికేట్,నో అబ్జక్షన్ సర్టిఫికేట్ ను జారీచేయవలసినదిగా అర్జీ పెట్టుకొని వున్నారు.

అందుపై ఉయ్యూరు నగర పంచాయతి వారు పాఠశాల ప్రాంగణం పరిశీలించి సదరు క్లాసులు జరపబడు గదులకు గాలి, వెలుతురూ, మంచినీటి సౌకర్యం మరియు టాయిలెట్ లు ఏర్పాటు చేసినారనియు, ప్రజారోగ్య రీత్యా ఎట్టి అభ్యంతరంలేదని తెలిపినారు. శ్రీనివాస అక్షరాలయం ఇంగ్లీష్ మీడియం స్కూల్, ఉయ్యూరు, వారికి ఈ క్రింద తెలిపిన షరతులతో కూడిన శానిటరీ సర్టిఫికేట్ ను జారీ చేయడమైనది.

1. ప్రతిదినము ఉదయమునే కళాశాల చుట్టూ పరిశుభ్రముగా ఊడ్పించి చెత్త పోగులు తీయించి శుభ్రపరచుకొనవలెను.
2. రక్షిత త్రాగు నీటిని ఏర్పాటు చేసి వృధాగా పోనియ్యకుండా పరిశుభ్రముగా మూతలు పెట్టి వుంచవలెను.
3. మరుగు దొడ్లు మరియు బాత్ రూమ్ లు పరిశుభ్రముగా ఫినాయిల్ మరియు బ్లీచింగ్ చల్లి శుభ్రముగాఉంచవలెను.
4. కుక్కలు పందులు మొదలగు జంతువులు లోనికి రాకుండా గేటులు అమర్చవలెను.
5. విద్యార్థిని విద్యార్థులకు ప్రతి ఆరు నెలలకు డాక్టర్ తో పరీక్ష చేయించవలెను.
6. ప్రతి క్లాసు రూమ్ లో ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ను వుంచవలెను.
7. ప్రతి క్లాస్ రూమ్ లో ఆరోగ్య సూత్రములు గూర్చి బోర్డులు వుంచవలెను. మరియు అగ్నిమాపక పరికరములు అమర్చవలెను.
8. ప్రతి విద్యార్థికి పరిసరాల పరిశుభ్రత గురించి తెలియచేయుటకు ఒక పిరియడు ప్రతి క్లాస్ రూమ్ బోధించునట్లు చూడవలెను.
9. చుట్టుపక్కల నివాసితులకు ఎటువంటి అసౌకర్యము కలిగించకుండా ఉండవలెను. అట్లు కల్పించిన యెడల ఎటువంటి నోటీసు లేకుండా చర్యలు చేపట్టబడును.

10. విద్యార్ధిని విద్యార్ధులకు తగినంత ఆట స్థలము ఏర్పాటు చయవలెను.

11. నగర పంచాయితీకి చెల్లించవలసిన ఇంటి పన్ను,నీటి పన్ను మరియు ఇతర పన్నులు బకాయిలు వుంచరాదు.

12. ఘన వ్యర్థ పదార్థముల నిర్వహణ విధానము మరియు హోంకంపోస్టింగ్ విధానము తప్పనిసరిగా అమలుచేయువలెను.

13. ఆవరణలో ఇంకుడుగుంట తప్పనిసరిగా ఏర్పాటు చేయవలెను.

14. కరోనా (కోవిడ్ -19) వ్యాది కి సంబందించి ప్రభుత్వ నిబంధనలు అమలు చేయవలెను. (శానిటైజర్స్, హైపో క్లోరైట్ సొల్యూషన్లు ఉపయోగించవలెను)

పై నిబందనలు అన్ని పాటించునట్లు జాగ్రత్తలు తీసుకోవలెను. వీటిలో ఏ విధమైన నియమాలు పాటించకుండా వున్న యెడల మీకు జారీ చేసిన శానిటరీ సర్టిఫికేట్ ను రద్దు పరచడమే కాకుండా తదుపరి సంవత్సరం రెన్యువల్ చేయబడదని, ఆట్టి అదికారము కలదని, ప్రధానోపాధ్యాయులు, శ్రీ శ్రీనివాస అక్షరాలయం ఇంగ్లీష్ మీడియం స్కూల్, ఉయ్యూరు, వారికి తెలియజేయడమైనది.

21/4/25

కమిషనర్

ఉయ్యూరు నగర పంచాయతి

21/4/25

టు :శ్రీయుత ప్రధానోపాధ్యాయులు, శ్రీ శ్రీనివాస అక్షరాలయం ఇంగ్లీష్ మీడియం స్కూల్, ఉయ్యూరు వారికి.

నకలు: 1. శానిటరీ ఇన్స్పెక్టర్ ఉయ్యూరు నగర పంచాయతి వారికి తగు సమాచారం నిమిత్తం.

2. కమీషనర్ వారి టేబుల్ నకు.

3. గౌరవ చైర్ పర్సన్ వారికి తగు సమాచార నిమిత్తం.

## Vuyyuru Nagara Panchayat

Original Copy

### RECEIPT

| | | | |
|---|---|---|---|
| **Receipt No:** | 05/2026-27/5141 | **Receipt Date:** | 06-05-2026 |
| **Payee Name:** | sri srinivasa aksharalayam EM school | | |
| **Address:** | vuyyuru | | |
| **Narration:** | fee for sanitary certificate towards sri srinivasa aksharalayam EM school | | |
| **Details of the receipt:** | Service Name: Fee for Sanitation Certificate | | |
| **Receipt amount (Rs):** | 1000.00 | | |
| Received a sum of Rs. 1000.00 (Rupees One Thousand Only) through cash | | | |
| **Collected by:** | Vadde Venkata Himaja | **Shroff:** | |

**'Asking Bribe? Call 14400'**

'ఎవరైనా లంచం అడిగిన అవినీతికి పాలుపడిన టోల్ ఫ్రీ నెంబర్ 14400 కు ఫిర్యాదు చేయండి'.

## Vuyyuru Nagara Panchayat

Triplicate Copy

### RECEIPT

| | | | |
|---|---|---|---|
| **Receipt No:** | 05/2026-27/5142 | **Receipt Date:** | 06-05-2026 |
| **Payee Name:** | sri srinivasa aksharalayam em school | | |
| **Address:** | vuyyuru | | |
| **Narration:** | fee for no objection certificate towards sri srinivasa aksharalayam EM school | | |
| **Details of the receipt:** | Service Name: Fee for NOC of Public Health Section | | |
| **Receipt amount (Rs):** | 1000.00 | | |
| Received a sum of Rs. 1000.00 (Rupees One Thousand Only) through cash | | | |
| **Collected by:** | Vadde Venkata Himaja | **Shroff:** | |

**'Asking Bribe? Call 14400'**

'ఎవరైనా లంచం అడిగిన అవినీతికి పాలుపడిన టోల్ ఫ్రీ నెంబర్ 14400 కు ఫిర్యాదు చేయండి'.